సాక్షి అనంతపురం

శుక్రవారం । 27 । జనవరి । 2023



టన్ను చీనీ రూ.30 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.30 వేల ధర పలికాయి.



కిలో టమాట రూ.16

అనంతపురం శివారులోని కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.16 ప్రకారం అమ్మకాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం

31.9°/14.1°

జిల్లాలో గురువారం చలి వాతావరణం కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు స్థిరంగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు స్వలంగా పెరిగాయి. గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయం దిశగా గాలి వీచింది.

- జిల్లాలో అత్యంత వైభవంగా గణతంత్ర వేడుకలు
- వాడవాడలా ఎగిరిన జాతీయ పతాకం
- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని గుర్తుచేసిన వక్తలు
- వారి బాటలో నడుద్దామని పిలుపు

మురిసిన త్రివర్ణం!



'దిశ' ద్విచక్ర వాహనాలను ప్రదర్శిస్తున్న మహిళా పోలీసులు



జాతీయ భావం ఉట్టిపడేలా చిన్నారుల ప్రదర్శన



పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ ఫక్కీరప్ప

దేశభక్తితో ప్రతి హృదయం ఉప్పొంగింది. ఊరూవాడా త్రివర్ణమైంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లాలో వేడుకలు అంబరాన్నంటాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలపై మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతపురంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

అనంతపురం అర్బన్: 74వ గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ గణతంత్ర వేడుకలు జరిగాయి. మువ్వన్నెల జెండాను ఎగురవేసిన వక్తలు మన దేశం సర్వ సత్తాక శక్తిగా ఎదిగిన తీరును వివరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలంరించాయి. జాతీయత ఉట్టిపడేలా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పోలీసు జాగిలాలు చేసిన విన్యాసాలు అందరినీ ఔరా అనిపించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో కేఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 'మా తెలుగు నేల' గీతంతో దేశ భక్తి ప్రబోధిత గీతాలను ఆరంభించారు. కేజీబీవీ కురుకుంట, కూడేరు, బీకేఎస్ విద్యార్థులు, కళ్యాణదుర్గానికి చెందిన జెడ్పీ హైస్కూల్ చిన్నారుల ప్రదర్శనలు అందరినీ మెప్పించాయి. దేశ భక్తుల వేషధారణతో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ అద్భుతమైన అభినయంతో తమ ప్రతిభను చాటుకుని జిల్లా అధికారుల చేతుల మీదుగా బహుమతులందుకున్నారు.

ఆకట్టుకున్న పోలీస్ జాగిలాల విన్యాసాలు

గణతంత్ర దినోత్సవంలో పోలీస్ డాగ్స్ వాగా, హైడా, లియో ప్రదర్శన ఆకట్టుకుంది. వాగా డాగ్ కలెక్టర్ నాగలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసింది. శిక్షకుని ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ అవి చేసిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

అగ్రస్థానంలో నిలుపుదాం

- అభివృద్ధిలో 'అనంత'ను అగ్రస్థానంలో నిలపడమే ధ్యేయం
- సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందజేస్తాం
- కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్



ప్రసంగిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం అర్బన్: ''అభివృద్ధి పథంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి. ఇదే లక్ష్యంగా అందరూ త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదల దరిచేర్చేందుకు జిల్లాలోని ప్రతి ఒక్కరూ అధికార యంత్రాంగానికి సహకరించాలి.'' అని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి గణతంత్ర వేడుకల్లో పిలుపునిచ్చారు. గురువారం పోలీసు పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తన సందేశాన్ని వినిపించారు.

- వైఎస్సార్ రైతు భరోసా– పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.13,500 చొప్పున ఈ ఏడాది 2.83 లక్షల కుటుంబాలకు రూ.320.41 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశాం. ఆర్బీకేల ద్వారా ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 8,654 టన్నుల ఎరువులు, రబీ సీజన్‌లో 18,047 మంది రైతులకు రూ.4.02 కోట్ల రాయితీతో 17,470 క్వింటాళ్లు వేరుశనగ, పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేశాం. అధిక వర్షాలకు నష్టపోయిన 3,392 మంది రైతులకు పంట నష్ట పరిహారం రూ.4.83 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశాం.
- అమ్మఒడి పథకం కింద 2,16,842 మందికి రూ.15 వేల చొప్పున రూ.325.26 కోట్లు అందించాం. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ 25,920 ట్యాబ్‌లను పంపిణీ చేశాం. 2,34,671 మందికి జగనన్న విద్యాకానుక కింద రూ.39.14 కోట్లతో కిట్లను పంపిణీ చేశాం.
- వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 42,029 మందికి చికిత్సలు చేసి రూ.91.51 కోట్లు ఖర్చు చేశాం. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం ద్వారా 23,120 మందికి రూ.15.02 కోట్ల చెల్లించాం. వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద ఇప్పటి వరకు 32,692 మంది అవ్వాతాతలకు పరీక్షలు నిర్వహించాము.
- పేదలందరికీ ఇల్లు పథకం కింద రూ.1,272.96 కోట్లు ఖర్చుతో 70,720 గృహ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నాము. ఉగాదికి 20,086 ఇళ్ల పూర్తి చేయడం నిర్ధేశించుకుని ఇప్పటి వరకు 7,207 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశాము.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తదితరులు



గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

కొర్రకోడులో పర్యటించిన కేంద్ర బృందం



రైతులతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

కూడేరు: కేంద్ర బృందం సభ్యులు సంతోష్ ప్రధాన్, ప్రదీప్‌పై క్రాయ్ గురువారం కొర్రకోడులో పర్యటించారు. ఉపాధి పథకం ద్వారా చేసిన కాలువలో పూడికతీత పనులను పరిశీలించారు. ఉపాధి పనులు సక్రమంగా కల్పిస్తున్నారా? అని ఆరా తీశారు. అలాగే చెత్తతో సంపద తయారీ కేంద్రం, పక్కా ఇళ్ల నిర్మాణం పనులు, హార్టికల్చర్ ద్వారా సాగు చేసిన మామిడి మొక్కల పరిశీలించారు. తర్వాత ఉదిరిపికొండలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. లబ్ధిదారులతో పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీడీఓ ఎంకే బాషా, ఏపీఓ తులసీ ప్రసాద్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడేకల్లులో టీడీపీ నేతల ఘరానా మోసం

- నకిలీ డాక్యుమెంట్లతో రూ.10 కోట్ల భూమిని కొట్టేసేందుకు కుట్ర
- బాధితురాలి ఫిర్యాదుతో కదిలిన డొంక
- ఇద్దరు టీడీపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు
- పరారీలో మరో ఆరుగురు



నిందితులను చూపుతున్న సీఐ శేఖర్

ఉరవకొండ: ఫోర్జరీ సంతకాలు, నకిలీ డాక్యుమెంట్లతో రూ.10 కోట్ల విలువ చేసే 40 ఎకరాల విలువైన స్థలాన్ని టీడీపీ నాయకులు కాజేందుకు ప్రయత్నించారు. గడేకల్లుకు చెందిన టీడీపీ ముఖ్యనేత, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రధాన అనుచరుడు, రౌడీషీటర్ గోరంట్ల సీతారాముడు, జెట్టి నారాయణ అతని సమీప బంధువులు చేసిన కుట్రకు ఉరవకొండ పోలీసులు చెక్ పెట్టారు. ఉరవకొండ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శేఖర్ ఈ కేసుకు సంబంధించిన వివరాల మేరకు... విడపనకల్లు మండలం గడేకల్లుకు చెందిన గుండాల నారాయణప్ప, వెంకటలక్ష్మమ్మకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. 2016 అక్టోబర్ 20న గుండాల నారాయణప్ప మృతి చెందారు. నారాయణప్పకు గడేకల్లు సమీపంలోని జాతీయ రహదారి పక్కన 40 ఎకరాలు విలువైన భూమి ఉంది. భర్త తదనంతరం భార్య వెంకటలక్ష్మమ్మ పేరు మీద ఈ భూమి బదిలీ అయింది.

కోర్టుకు నకిలీ పత్రాలు

విలువైన భూమిపై గడేకల్లుకు చెందిన రౌడీషీటర్, టీడీపీ నాయకులు సీతారాములు, నారాయణ కన్ను పడింది. 2015 ఏప్రిల్‌లో రూ.5 లక్షలు మృతుడు గుండాల నారాయణప్ప తమ వద్ద అప్పుగా తీసుకున్నట్లు ప్రాంసరీ నోట్లలలో ఫోర్జరీ సంతకాలు చేసి మృతుడు నారాయణ కుటుంబ సభ్యులకు తెలియకుండా గుత్తి కోర్టులో వేశారు. బాధితులకు ఎలాంటి నోటీసులు పోకుండా వన్‌సైడ్ డిగ్రీ పొంది కోర్టు ద్వారా 40 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రయత్నించారు. ఈ విషయాన్ని మృతుని కుమార్తె సరితా శైలజా తెలుసుకొని తన తండ్రి బతికి ఉన్న సమయంలో ఏపీజీబీ బ్యాంకు చెక్కులపై పెట్టిన సంతకాలు, గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న సంతకాలు కోర్టుకు సమర్పించడంతో అవి దొంగ సంతకాలను కోర్టు తేల్చి స్టే విధించి రిజిస్ట్రేషన్ నిలిపివేసింది.

బెదిరించి ప్రాంసరీ నోటు

కోర్టు ద్వారా ఆస్తిని కాజేసేందుకు ప్రయత్నించి భంగపాటుకు గురైన రౌడీషీటర్ సీతారాములు బళ్లారికి చెందిన తన సమీప బంధువులు ప్రసాద్, అతని తమ్ముడు సురేష్‌బాబుతో కలసి 2016లో మృతుని భార్య వెంకటలక్ష్మిని భయపెట్టి తనకు రూ.3 లక్షలు అప్పు ఉన్నట్లు ప్రాంసరీ నోటు రాయించుకున్నారు. ఎవరికీ తెలియకుండా కోర్టులో వేసి బాధితులకు నోటీసులు అందకుండా వన్‌సైడ్ డిగ్రీ పొంది భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కుట్ర పన్నారు. దీన్ని కూడా గుర్తించిన మృతుని కుమార్తెలు కోర్టుకు సాక్షాధారాలు అందించి రిజిస్ట్రేషన్ నిలిపివేశారు.

భూమి అమ్మినట్లు పత్రాల సృష్టి

బళ్లారికి చెందిన టి.ప్రసన్నకుమారి, ప్రసాద్, సురేష్ బాబు, గడేకల్లుకు చెందిన నారాయణ, సీతారాముడు 2018 ఏప్రిల్‌లో 2న వెంకటలక్ష్మమ్మను తీవ్రంగా కొట్టి 40 ఎకరాల భూమిలో 20 ఎకరాలను జే.రంగనాథ్ అనే వ్యక్తికి రూ.9.57 లక్షలకు విక్రయిస్తున్నట్లు స్టాంప్‌పేపర్లపై రాయించుకున్నారు. ఇందులో రూ.9.50 లక్షలు డబ్బులు ముట్టచెప్పినట్లు ఇంకా 7,500 బ్యాలెన్స్ ఉన్నట్లు అగ్రిమెంటు సిద్ధం చేసి పేపర్లపై ఆమెతో సంతకాలు చేయించారు. మరో 20 ఎకరాలను అదే తేదీన బళ్లారికు చెందిన దాసరి లోకేష్‌కు రూ.17.22 లక్షలకు అమ్మినట్లు అగ్రిమెంటు సిద్ధం చేసుకోని ఇందులో 17 లక్షలు చెల్లించినట్లు, రూ.22 వేలు బ్యాలెన్స్ ఉన్నట్లు సంతకాలు చేయించారు. ఈ రెండు అగ్రిమెంట్ కాపీలను బాధిత కుటుంబ సభ్యులకు తెలియకుండా ఉరవకొండ కోర్టులో సివిల్ కేసు వేసి వారికి నోటీసులు అందకుండా వన్‌సైడ్ డిగ్రీ పొంది రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సిద్ధం అయ్యారు. తమ పనికి అడ్డుపడుతున్న మృతుని కుమార్తె సరితా శైలజను రెండు నెలల క్రితం చంపడానికి రౌడీషీటర్ సీతారాములు వారి బంధువులు ప్రయత్నించారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలతో తన తల్లిదండ్రుల ఆస్తిని తమకు దక్కకుండా సీతారాముడు, నారాయణ, సురేష్‌బాబు, జేవీ రంగనాథ్, ప్రసాద్, లోకేష్‌బాబు, ప్రసన్నరాణి, హమీదాబానులు అడ్డుకుంటూ తప్పుడు డాక్యూమెంట్లు సృష్టించారని, గతంలో దీని ద్వారా కోర్టును కూడా తప్పుదోవ పట్టించారని ఈనెల 23న స్పందనలో ఎస్పీ ఫక్కీరప్పకు సరితా శైలజ ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్పీ గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప ద్వారా ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్‌కు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో రౌడీషీటర్ సీతారాముడు, నారాయణలను ఆర్.కొట్టాల క్రాసు వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా ఆరుగురు పరారీలో ఉన్నారని, త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు.

టెన్నికాయిట్‌లో గోల్డ్‌మెడల్



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న అమృత, సుప్రియ

శెట్టూరు: మండల పరిధిలోని కనుకూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అమృత, సుప్రియ జాతీయస్థాయి 35వ సబ్‌జూనియర్ టెన్నికాయిట్ డబుల్స్ పోటీలో సత్తాచాటి బంగారు పథకాలు పొందారు. 10వ తరగతి చదువున్న అమృత, 9వతరగతి చదువున్న సుప్రియ గురువారం అనకాపల్లిలో జరిగిన జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో డబుల్స్‌లో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. అలాగే పాఠశాలకు చెందిన రజని గ్రూప్ విభాగంలో కాంస్య పతాకం పొందినట్లు ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్‌ఖాన్, పీడీ రామాంజినేయులు తెలిపారు. విద్యార్థులను స్థానిక ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్ కావేరి, స్కూల్ కమిటీ చైర్మన్ కిష్టప్ప అభినందించారు.

ప్రారంభమైన 'ప్రజా సంక్షేమ యాత్ర'

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అడుగడుగునా ప్రజల ఘనస్వాగతం



విరుపాపురంలో ప్రజాసంక్షేమ యాత్ర చేస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురువారం ప్రజా సంక్షేమ యాత్ర ప్రారంభించారు. పెద్దవడుగూరు మండలం కాశేపల్లి గ్రామంలో సుంకులమ్మ, సీతారాములు, శివాలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం యాత్ర మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు, ప్రజలు పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'ఉపాధి' కింద నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం గుత్తి అనంతపురం గ్రామానికి యాత్ర వెళ్లగా గ్రామం సమీపంలోని బండిశిల తిరునాల సుంకులమ్మ వద్ద గుత్తి అనంతపురం గ్రామ మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అక్కడి నుంచి యాత్ర పి.కొత్తపల్లికి చేరుకొంది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించడంతో పాటు స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, రమేష్‌రెడ్డి, ఫయాజ్‌బాషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరబారెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలువురి సంఘీభావం

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి లక్కు రామచంద్రారెడ్డి, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వాసంతి, ఎంపీపీ భోగతి మురళీమోహన్‌రెడ్డి తదితరులు మద్దతుగా యాత్రలో పాల్గొన్నారు.

● ఆకట్టుకున్న ప్రగతి రథాలు


మొదటి బహుమతి దక్కించుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఏ) సంస్థ శకటం

రెండో బహుమతి కైవసం చేసుకున్న హౌసింగ్ శకటం


జగన్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలే గణతంత్ర దినోత్సవంలో వివిధ శాఖలు ప్రదర్శించిన ప్రగతి రథాలు (శకటాలు) విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో వైఎస్సార్ క్రాంతిపథం, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రగతి రథానికి ప్రథమ బహుమతి, గృహనిర్మాణ శాఖ ప్రగతి రథానికి ద్వితీయ, అహుడా ప్రగతి రథానికి తృతీయ బహుమతి లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖ ప్రగతి రథాలు ప్రోత్సాహక బహుమతులు దక్కించుకున్నాయి. - అనంతపురం అర్బన్:


మూడో బహుమతి దక్కించుకున్న అహుడా శకటం

● ఉత్తమ పనితీరుకు అవార్డు


కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్‌డీఓ మధుసూదన్

అనంతపురం అర్బన్: విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో 34 మంది జిల్లా స్థాయి అధికారులు, 360 మంది డివిజన్, మండల, గ్రామ, సచివాలయ స్థాయి అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. అలాగే రహదారి భద్రత కింద మరో ముగ్గురికి గుడ్ సమరిటన్ అవార్డును అందజేశారు. మొత్తం 397 మందికి అవార్డులు ప్రకటించగా వీరందరూ కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా గురువారం పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్పీ ఫకీరప్ప, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డీఆర్వో గాయత్రీదేవి, పరిపాలనాధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


నిషాంతరెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీఓ; రవీంద్ర, గుంతకల్లు, ఆర్డీఓ; భాస్కర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ; కుమరీశ్వరన్ ఎక్సైజ్ నోడల్ సూపరింటెండెంట్; నాగరాజారావు, జిల్లా పరిశ్రమలాధికారి; డాక్టర్ యుగంధర్, డీఐఓ; ఖుష్బూ కొఠారి, బీసీ వెల్ఫేర్ అధికారి; కిషోర్ బాబు, ల్యాండ్ సర్వే ఏడీ; హేమచంద్ర, జిల్లా స్టాటికల్ ఆఫీసర్; శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఫైర్ ఆఫీసర్


దీప, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్; శోభారాణి, పౌరసరఫరాలు; డాక్టర్ కృష్ణవేణి, డీసీహెచ్ఎస్; కిరణ్‌కుమార్ రెడ్డి, హెల్త్ కో ఆర్డినేటర్; నాగేశ్వర్ రెడ్డి, టూరిజం అధికారి; ధనలక్ష్మి, ఏపీ సీడ్స్ ఆర్ఎం; అబ్దుల్‌రసూల్, ఏడీ, వికలాంగుల శాఖ; శివకుమార్, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ; నాగరాజ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్; ఫిరోజ్‌ఖాన్, ఏపీఎంఐపీ పీడీ


నరసింహారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ; విజయలక్ష్మి, మెప్మా పీడీ; సురేంద్ర, విద్యుత్ శాఖ ఎస్ఈ; శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ; భాగ్యరాజ్, పీఆర్ ఎస్ఈ; ఓబులరెడ్డి, ఆర్ అండ్‌బీ ఎస్ఈ; బాబాఫకృద్దీన్ అసిస్టెంట్ రిజిస్ట్రార్; లక్ష్మీకాంత్, డిప్యూటీ తహశీల్దార్; హరిప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్; షెక్షావలి, డిప్యూటీ తహశీల్దార్


విశ్వనాథ్, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్; సురేష్‌బాబు, డీటీ, నార్పల; సూర్యప్రతాప్, డీటీ, కళ్యాణదుర్గం; కత్తి శ్రీనివాసులు సీఐ, అనంతపురం; యుగంధర్, సీఐ, కళ్యాణదుర్గం; రామకృష్ణా రెడ్డి ఎస్ఐ, డీ హీరేహాల్; రామాంజినేయులు ఏఎస్ఐ, కళ్యాణదుర్గం; ఖాజాహుస్సేన్ ఎస్ఐ, పెదపప్పూరు; విజయ్‌కుమార్ ఏఎస్ఐ, ఎస్‌బీ; వెంకటేష్ నాయక్, సీఐ, కోర్టు మానిటరింగ్; సబితా కుమారి, ఎస్ఐ, డీసీఆర్‌బీ; దేవానంద్, సీఐ, కంట్రోల్ రూం


మల్లేశ్వరి, ఎస్ఐ, కమ్యూనికేషన్; రవిచంద్ర, సెబ్ సీఐ; కృష్ణానాయక్, సెబ్ ఎస్ఐ; నాగరాజు, సీఐ రైల్వే, ధర్మవరం; వెంకటనగేష్‌బాబు, ఎస్ఐ, గుంతకల్లు రైల్వే; డాక్టర్ రాజేష్‌కుమార్, బ్రహ్మసముద్రం; కృష్ణమూర్తి, 104 జిల్లా మేనేజర్; డాక్టర్ ప్రశాంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్; డాక్టర్ శ్రావణి, మెడికల్ కాలేజ్; శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్; కొండయ్య, ఎంపీడీఓ, రాయదుర్గం; డాక్టర్ తులసిరెడ్డి, పశుసంవర్ధక శాఖ


శైలయ్య, ఏపీఓ, గుంతకల్లు; లోక్‌నాథ్‌రెడ్డి, డైరెక్టర్, రూడ్‌సెట్; నాగరాజు, బీఎం యూబీఐ, బెళగుప్ప; పీటర్ సాల్మోన్ రిసోర్స్‌పర్సన్; దామోదర్ రెడ్డి, సోషియల్ వెల్ఫేర్ శాఖ; దుర్గేష్, పరిశ్రమల శాఖ; ప్రసాద్ రెడ్డి, ఈఈ, ఆర్అండ్‌బీ; విజయలక్ష్మి, జేఎల్, జూనియర్ కళాశాల; రాజశేఖర్, ఎఈ, గుత్తి; వీరా, కలెక్టర్ గన్‌మెన్

రాజ్యాంగ స్ఫూర్తితో సుపరిపాలన

● అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: రాజ్యాంగ స్ఫూర్తితో ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కొనియాడారు. జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఉదయం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగుర వేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లోనే భారతదేశానికి చాలా ప్రత్యేకత ఉందన్నారు. పౌరుల సంరక్షణే లక్ష్యంగా రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తీర్చిదిద్దారన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యాంగబద్ధంగా రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను సీఎం వైఎస్ జగన్ అందజేస్తున్నారన్నారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ అనంతపురాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, రాష్ట్ర డైరెక్టర్లు శ్రీదేవి, గౌస్‌బేగ్, శ్రీనివాసులు, శోభారాణి, జిల్లా వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రటరీ ఖాజా, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాం, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వేముల నదీం, పెన్నోబులేసు, రిలాక్స్ నాగరాజు, గోగుల పుల్లయ్య, అనిల్‌కుమార్ గౌడ్, కుమ్మర ఓబులేసు, నారాయణరెడ్డి, రామయ్య, వెన్నపూస రామచంద్రారెడ్డి, రాధాయాదవ్, కృష్ణవేణి, అంజలి, గౌరి, కార్పొరేటర్లు శ్రీనివాసులు, చంద్రమోహన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, సంపంగి రామాంజినేయులు, గురుశేఖర్‌బాబు, రహంతుల్లా, షేక్ జావీద్, శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగరేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, పైలానరసింహయ్య తదితరులు

గ్లోబల్ స్టూడెంట్లుగా తీర్చిదిద్దండి


కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వం విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి

అనంతపురం: నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ అత్యుత్తమ విలువలు గల గ్లోబల్ స్టూడెంట్లను తీర్చిదిద్దాలని కాగ్నిజెంట్ ఐఐటీ, నీట్ శిక్షణ కళాశాల నిర్వాహకులకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతపురంలోని రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాగ్నిజెంట్ ఐఐటీ, నీట్ శిక్షణ కళాశాలను గురువారం ఆయన ప్రారంభించారు. క్రమశిక్షణ గల విద్యార్థులకు అనంతపురం జిల్లాలో కొదవలేదన్నారు. వారిలోని ప్రతిభను వెలికితీసే బాధ్యతను తీసుకోవాలని కోరారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశ సేవలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కాగ్నిజెంట్ కళాశాల ప్రతినిధులు రత్నాకర్, ఏజీఎస్ సంస్థ కరస్పాండెంట్ సాల్మన్‌రాజ్, ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రతినిధులు రంజిత్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ జయంతి

కంబదూరు: సంగీత, సాహిత్య విద్వాంసుకుడు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాళ్లపల్లిలో గురువారం రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ అసోసియేషన్ సభ్యులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ కుటుంబీకులు శ్యామసుందర్, నందనందన్, రవీంద్ర, జితమన్యు, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సర్పంచ్‌లు అమర్, సాకే గంగాధర్, కవుల సంఘం జిల్లా అధ్యక్షుడు కంబదూరు షేక్ నబీరసూల్, కవి శేషాద్రి చంద్రశేఖర్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ చిత్రపటంతో ర్యాలీ నిర్వహిస్తున్న కుటుంబీకులు, నాయకులు

డీపీఓలో ఘనంగా గణతంత్ర వేడుకలు


జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న డీఐజీ రవిప్రకాష్

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: జిల్లా పోలీసు కార్యాలయంలోని అనంతపురం రేంజ్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను డీఐజీ రవిప్రకాష్ ఎగురవేసి వందన సమర్పణ చేసి, జిల్లా ప్రజలకు, పోలీసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, డీఐజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

హోటల్లోకి దూసుకెళ్లిన కారు!

అనంతపురం శ్రీకంఠం సర్కిల్: మద్యం మత్తులో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హోటల్లోకి కారు దూసుకెళ్లింది. వివరాలు... గురువారం సాయంత్రం అనంతపురంలోని 44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న పరిటాల పెట్రోల్ బంక్ పక్కనే జన్మభూమి రోడ్డులో ఏపీ39 ఎంవీ 6264 నంబర్ గల కారును డ్రైవర్ జిగ్‌జాగ్ డ్రైవింగ్ చేస్తూ దూసుకెళ్లాడు. నీలం సంజీవరెడ్డి భవనం వద్దకు చేరుకోగానే నియంత్రణ కోల్పోయి కాలినడకన వెళుతున్న రాధ అనే మహిళను ఢీకొన్నాడు. కిందపడిన ఆమె కాలు మీదుగా కారు దూసుకెళ్లింది. అనంతరం అదే వేగంతో ఎదురుగా ఉన్న హోటల్‌లోకి దూసుకెళ్లి అవతలి వైపు ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కారు ఆగిపోయింది. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ వాహనంలోనే చిక్కుకుపోయాడు. కాలు విరిగి తీవ్రంగా గాయపడిన రాధను స్థానికులు వెంటనే సర్వజనాస్పత్రికి తరలించారు. కారు ఢీకొనడంతో స్తంభం విరిగి పడడంతో సంబంధిత అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయించారు. అనంతరం కారులో చిక్కుకుపోయిన యువకుడిని బయటకు లాగారు. మద్యం మత్తులో తూలుతున్న ఆ యువకుడిని పక్కన కూర్చొబెట్టి సహాయక చర్యలో నిమగ్నమైన సమయంలో అతను అక్కడి నుంచి ఉడాయించాడు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి కారణమైన యువకుడి కోసం గాలింపు చేపట్టారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాధ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

క్లుప్తంగా

ఇన్నో ల్యాబ్ ప్రారంభం



ఇన్నో ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జేఎన్‌టీయూ వీసీ రంగజనార్దన

అనంతపురం: అనంతపురం జేఎన్‌టీయూలో పూర్వ విద్యార్థులు (1979–83 బ్యాచ్) ఏర్పాటు చేసిన ఇన్నో ల్యాబ్‌ను విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రంగజనార్దన గురువారం ప్రారంభించారు. ల్యాబ్ ద్వారా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్/పీహెచ్‌డీ స్కాలర్స్ అకడమిక్ సపోర్ట్ చేయడానికి, పరిశోధకులు, అధ్యాపకుల శిక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ డాటా సైన్స్ అంశాలపై విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తారన్నారు. పరిశ్రమల నమూనాలు, ఉత్పత్తులు, పరిష్కారాలు, అభివృద్ధి, వర్క్‌షాప్ వంటి అనేక అంశాలపై ఇక్కడ నిరంతరం సెమినార్లు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్‌జీయూకేటీ ఇన్‌చార్జ్ ఉపకులపతి విజయకుమార్, రిజిస్ట్రార్ శశిధర్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను విస్మరించిన కేంద్రం



ర్యాలీ చేస్తున్న రైతు సంఘాల నాయకులు

అనంతపురం అర్బన్: ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని అఖిల భారత రైతు సంఘాల పోరాట సమన్వయ సమితి నాయకులు ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం రైతులను మోసగించిదంటూ సమితి ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ నుంచి ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. సమితి నాయకులు జగదీశ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, బాలరంగయ్య, చంద్రశేఖర్, నరసింహారెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ర్యాలీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి, రాజారామిరెడ్డి, పోతులయ్య,నల్లప్ప, రాయుడు, మధు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడదాం

అనంతపురం కల్చరల్: హిందూధర్మాన్ని కాపాడుకుందామని వీహెచ్‌పీ నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్తు జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు అక్కిశెట్టి జయరామ్, సోమశేఖరస్వామీజీ, సురేంద్ర స్వామీజీ, భజరంగదళ్ సురేంద్ర బాబు తదితరులు మాట్లాడారు. హిందువులను సంఘటితం చేసే దిశగా గ్రామ గ్రామాల్లో వీహెచ్‌పీ శాఖలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

రేపు సామూహిక సూర్యనమస్కార యజ్ఞం

అనంతపురం కల్చరల్: వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6.30 గంటలకు సామూహిక సూర్యనమస్కార యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజశేఖరరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో రథసప్తమి సందర్భంగా సాగే సూర్యనమస్కారాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

గాయత్రీమాత ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక పుష్పాలంకరణలో గాయత్రి అమ్మవారు

అనంతపురం కల్చరల్: వేదమాత గాయత్రీదేవి ఆలయ 6వ వార్షికోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. తపోవనంలో కొలువైన వేదగాయత్రి ఆలయంలో జరిగిన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆలయంలో భక్తులు పోటెత్తారు. రుత్వికుల ఆధ్వర్యంలో మహాగణపతి సహిత నవగ్రహ, రుద్ర, ఆయుష్య, గాయత్రి, అరుణ హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాపూర్ణాహుతిని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

కనగానపల్లి: రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కనగానపల్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు లాయర్ నల్లప్ప రూ.10 వేల నగదు ప్రోత్సాహం ప్రకటించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జరిగిన గణతంత్ర వేడుకలు నిర్వహించారు. క్రీడా మైదానాన్ని చదునుకోసం వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు అంకే అశోక్ రూ.20 వేల అందించినట్లు పీడీ రమేష్ తెలిపారు. రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు అనూష, వైష్ణవి, పృథ్వీలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు. ఎంపీపీ భాగ్యమ్మ, డైరెక్టర్ ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగముని, పాపన్న, అంకె రామకృష్ణ పాల్గొన్నారు.

వాడవాడలా మురిసిన మువ్వన్నెల జెండా

అనంతపురం విద్య: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర ఉద్యోగులు సమయపాలన, అంకితభావంతో కృషి చేస్తున్నారని వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి అన్నారు. టీచర్ల విభాగంలో ప్రొఫెసర్ ఆర్.నాగభూషణ రాజు, బోధనేతర సంఘం విభాగంలో గౌస్ జూనియర్ అసిస్టెంట్‌ను ఉత్తమ అవార్డు ఎంపిక చేశారు. జేఎన్‌టీయూఏలో వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ అనంతపురం రెక్టార్ ప్రొఫెసర్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్ పాల్గొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీయూఏపీ)లో వీసీ ప్రొఫెసర్ ఎంఎస్ కోరి జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా జడ్జి కార్యాలయ ఆవరణలో జిల్లా జడ్జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. సీనియర్ జడ్జిలు, సీనియర్ లాయర్లు, మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ డి. షేకన్న, ఉపాధ్యక్షుడు ఎస్. కుమార స్వామి, కోశాధికారి తిమ్మారెడ్డిని సన్మానించారు. ఓటీపీఆర్‌ఐలో ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్కాగోపీనాథ్, బోధనేతర ఉద్యోగులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. హౌసింగ్‌బోర్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ నేత్రావతి జెండాను ఆవిష్కరించారు. ఏజీఎస్ పాఠశాలలో కరస్పాండెంట్ సోలమన్ పారిశుద్ధ్య కార్మికులతో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాంటిస్సోరిలో కరస్పాండెంట్ సి. సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి కే మాధవి, ప్రిన్సిపాళ్లు ఏ రమాదేవి, కే పద్మావతి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

అనంతపురం సిటీ: గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జెడ్పీ కార్యాలయ ఆవరణలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ జల్లా శ్రీనివాసులు, డీఎల్‌డీఓ చిలంకూరు ఓబుళమ్మ, జెడ్పీ ఉద్యోగులు, మాజీ సైనికులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్‌ఈ) యమ్మాని భాగ్యరాజ్, ఈఈ రవి, డివిజనల్ కార్యాలయంపై రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, రసూల్ జెండా ఆవిష్కరించారు. తపాలా, బీఎస్ఎన్ఎల్, రైల్వే స్టేషన్‌పైనా జెండా ఆవిష్కరించారు.



జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జడ్జి శ్రీనివాసులు, మాజీ సైనికోద్యోగులు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్), అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీసీసీబీ చైర్‌పర్సన్ ఎం.లిఖిత, డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, యార్డు చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

అనంతపురం సప్తగిరి సర్కిల్: కల్లూరులోని మదరసా ఏ ముస్తఫుల్ ఖురాన్‌లో జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.

రాప్తాడు: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 74వ గణతంత్ర వేడుకలు జరిపారు. ఎస్‌వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్ రెడ్డిఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మీ నరసింహులు, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎస్ఐ ఆంజనేయులు, ఎంఈఓ మల్లికార్జున, పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణి, ఏఓ శుభకర్ వేడుకలు జరిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేడుకలు జరిపారు.

అనంతపురం క్రైం: అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అహుడా కార్యదర్శి చిన్నయ్య, ఈఈ ఈశ్వరయ్య, ఏఓ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కల్చరల్: స్థానిక లలితకళా పరిషత్తులో జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు గురువారం నిర్వహించారు. కత్తివిజయ్ కుమార్, మక్బుల్, రవి, అమీర్‌బాషా ,వన్నూరు డాన్సుగ్రూపులుతమ శిష్యబృందాలతో కలిసి ఆటపాటలతో హోరెత్తించారు.



ఎస్కేయూలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ మాచిరెడ్డి రామకృష్ణా రెడ్డి

అనంతపురం కల్చరల్: స్థానిక లలితకళా పరిషత్తులో గణతంత్ర వేడుకలు జరిపారు. జిల్లా వ్యాప్తంగా కళాకారులు జాతీయ జండా ఆవిష్కరించారు. ఎస్సార్ ఎడుకేషనల్ సొసైటీ కార్యాలయంలో నెహ్రూ యువకేంద్ర కర్ణాటక అధికారి బిసాటి భరత్, రియాజుద్దీన్, రమేష్ తదితరులు జెండా ఆవిష్కరించారు.

అనంతపురం సెంట్రల్: నగరంలో కోర్టురోడ్డులోని నెహ్రూ పాఠశాలల్లో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం గంగాధర్, సైకాలజీ కౌన్సిలర్ లహరి తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరి సర్కిల్: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఆర్ఎంఓ డాక్టర్ వైవీ రావు, వైద్యులు ఆత్మారాం, సుహాసిని, షంషాద్ బేగం, రామస్వామి నాయక్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, వైద్యులు ప్రవీణ్‌దీన్ కుమార్, సునీత, శ్రీనివాస నాయక్, నీలిమ, మాధవి, హరి పాల్గొన్నారు. మెడికల్ కళాశాలలో...: కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ షరోన్ సోనియా, ప్రొఫెసర్లు నవీద్ అహమ్మద్, వైద్యులు రామస్వామి నాయక్, శివశంకర్ నాయక్, శాంతిరెడ్డి, శంకర్, సరళ, దుర్గ, భవాని, శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరదేశినాయుడు, పీడీ నరసింహ నాయక్ పాల్గొన్నారు. నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్యులు డాక్టర్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. సాయినగర్‌లోని అక్బర్ కంటి ఆస్పత్రిలో వేడుకలు జరిపారు. డాక్టర్ అక్బర్ సాహెబ్, సీఈఓ నూర్ మహమద్ పాల్గొన్నారు.



జేఎన్‌టీయూ అనంతపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ జింకా రంగజనార్దన

అనంతపురం రూరల్: రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆకాబీ ఆధ్వర్యంలో, సాంఘిక సంక్షేమశాఖ నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పయ్య ఆధ్వర్యంలో.. సచివాయలం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యాసామగ్రి అందించారు.

అనంతపురం సెంట్రల్: స్థానిక పరేడ్‌గ్రౌండ్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో ఐదేళ్లలోపు చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. నగరంలో వివిధ అంగన్‌వాడీ కేంద్రాల నుంచి చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు జమున, సీడీపీఓ లలిత, పలువురు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అనంతపురం క్రైం: ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల ఆధ్వర్యంలో, జిల్లా ప్రజా రవాణాధికారి సుమంత్ ఆర్‌ఆదోని ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. సూపరింటెండెంట్ అవధాని శ్రీపాద,డిప్యూటీ సీఎంఈ మోహన్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన ఎం. నాగరాజు, టీ హాజీబాషా (సూపరింటెండెంట్), బీ రామాంజనేయులు (డిప్యూటీ సూపరింటెండెంట్), జీ విజయ్‌కుమార్ (ఏఎస్ఐ), వైసీ బాలన్న (హెడ్‌కానిస్టేబుల్), బీ ఆసిఫ్, అజీమ్ (కానిస్టేబుల్), పీ కొండయ్య (కండక్టర్)కు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఆత్మకూరు: మండల కేంద్రంలో తహసీల్దార్ సుమతి, ఎంపీడీఓ కొండన్న, ఎస్ఐ రంగడు, పీహెచ్‌సీలో డాక్టర్ దయాకర్, ట్రాన్స్‌కో కార్యాలయంలో జెండా ఎగురవేశారు. అనంతరం ఎంపీపీ హేమలత ఆత్మకూరులో మొక్కలు నాటారు. బి.యాలేరు ఉన్నత పాఠశాలలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. హెచ్‌ఎం నరహరి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి



పతాకావిష్కరణలో డీసీసీబీ చైర్‌పర్సన్ ఎం.లిఖిత, సీఈవో రామ్‌ప్రసాద్ తదితరులు



మాంటిస్సోరి పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి



శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఏజీఎం సుబ్బా రెడ్డి



అహుడా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్



ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ కార్యాలయంవద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల



ప్రశంసాపత్రం అందిస్తున్న సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్



ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేసిన ఆర్టీసీ డీఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని



రాప్తాడులో ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



లలిత కళాపరిషత్తులో జెండాను ఎగురేస్తున్న జిల్లా కళాకారులు



సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో వీసీ ప్రొఫెసర్ ఎంఎస్ కోరి



రిపబ్లిక్ డే వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, వైస్‌చైర్మన్ ఓబిరెడ్డి తదితరులు

కార్మికుల సేవలు స్ఫూర్తిదాయకం



నగరపాలక సంస్థ కార్మికుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సద్భావనాయాత్రను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

అనంతపురం క్రైం: నగరపాలక సంస్థ ఆవరణలో గణతంత్ర వేడుకల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు బీ నారాయణస్వామి, ఎం.రామాంజనేయులు, సీ రామాంజనేయులు, ఎస్. వన్నూరప్ప (ఫస్ట్ సర్కిల్), సీ ఓబుళమ్మ, ఎం. నారాయణస్వామి, ఎస్.తిరుమలేష్, ఎం.ఓబులేసు (రెండో సర్కిల్), పెన్నోబులేసు, నాగార్జున, పాండెన్న, ముకుందమ్మ (3వ సర్కిల్), ఎం.పెన్నోబులేసు, సలేహా, సీ పెద్దక్క, సీ నరసింహులు (4వ సర్కిల్), బీ ఫక్కీరప్ప, హేమవతి, జీ కొండన్న, ఎస్. పెద్ద కుళ్లాయప్ప (5వ సర్కిల్), రాజమ్మ, శివకుమార్, రాజగోపాల్, నారాయణ (6వ సర్కిల్) కార్మికులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం సలీం, కమిషనర్ కే భాగ్యలక్ష్మి సన్మానించారు. అంతకుముందు కమిషనర్ కే భాగ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, అబుసాలేహా, ఇస్హాక్, అనిల్‌కుమార్ రెడ్డి, కమల్‌భూషణ్, శ్రీనివాసులు, దుర్గాదేవి, సుజాత, అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎంహెచ్ఓ డాక్టర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

నగర సుందరీకరణకు పెద్దపీట : నగర సుందరీకరణకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం 4, 50వ డివిజన్ల పరిధిలోని సైఫుల్లా బ్రిడ్జికి జాతీయ జెండా మూడు రంగులతోనూ, ఐలవ్ ఇండియా, తదితర చిత్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం నలుదిక్కులా అభివృద్ధి చేసి చూపామన్నారు. సుందరీకరణలో భాగంగా పలు కూడళ్లలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. మేయర్ వసీం , డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడారు. కార్పొరేటర్ శేఖర్ బాబు పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితం ఆదర్శప్రాయం

అనంతపురం కల్చరల్: సంత్ సేవాలాల్ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. బంజారాల శాంతి సద్భావనా యాత్రను ఆయన ప్రారంభించారు. గురువారం సాయంత్రం స్థానిక బంజారా భవన్ వద్ద జరిగిన శాంతి హోమంలో ఎమ్మెల్యే, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కరరెడ్డి, కార్పొరేటర్ గురు శేఖరబాబు, బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ నాయక్, రాష్ట్ర నాయకులు కేశవనాయక్, రవీంద్రానాయక్, జేడీఏ చంద్రానాయక్, అశ్వర్థనాయక్ హాజరై మాట్లాడారు. అనంతరం వెండి రథంపై సేవాలాల్ పాదుకలను, ఉత్సవ విగ్రహాలను నగరవీధుల్లో ఊరేగించారు.

జాతీయ స్థాయి పోటీలకు మణిపాల్ విద్యార్థులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు మణిపాల్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 10, 11 తేదీల్లో ఏలూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో వివిద్యార్థులు ప్రమోద్, ఈశ్వర్, భువనేశ్, శ్రీరాం, చైతన్య, భానుకేశవ్ ఎంపికయ్యారు. వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ సుధ, హెచ్ఆర్ సాగర్, పీఈటీలు అనిల్, రవితేజ, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి చందన అభినందించారు.

మద్దెలచెరువు వీఎస్‌ఏకు రాష్ట్ర స్థాయి పురస్కారం

కనగానపల్లి: మండలంలోని మద్దెలచెరువులో పనిచేస్తున్న గ్రామ సెరికల్చర్ సహాయకుడు (వీఎస్ఏ) కేఎల్ శివప్ప రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం పొందాడు. గురువారం గుంటూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హరికిరణ్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు మద్దెల చెరువు పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి తెలిపారు. వీఎస్‌ఏను పలువురు ఉద్యోగులు అభినందించారు.

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి

– రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



గడప గడపకూ మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


రాప్తాడురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గడప గడపకూ వెళ్తుంటే ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన ఇందుకు నిదర్శనమన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ పరిధిలో ×గడప గడపకూ మన ప్రభుత్వం× కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగారు. గత మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధిపత్రాలను అందజేశారు. మహిళల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకూ వెళ్తుంటే మహిళలు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు.

ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం :

ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఉనికికోసం పాట్లు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. టీడీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాలను విస్మరించారన్నారు. జగనన్న వారిని అక్కున చేర్చుకొని వారికి పెద్దపీట వేశారన్నారు. వారు చేయలేని పనులు కూడా జగనన్న చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుంటే, టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారడంతో ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వారు చెప్పుకునేకి ఏమీలేకనే ప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని టీడీపీ కుట్రలు చేస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాప్తాడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జూటూరు చంద్ర, పార్టీ మండల కన్వీనర్ పవన్, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓబుగారి హరినాథ రెడ్డి, బీసీ సెల్ నాయకులు ధనుంజయయాదవ్, సర్పంచ్ అంజియాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గౌస్, నాయకులు గుజ్జల ఈశ్వరయ్య, భానుకోట శివ, బాలకృష్ణ, వై.రామకృష్ణారెడ్డి, గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి, డీలర్ రామాంజి, అశోక్, లాల్‌స్వామి, కె.రామాంజి, ఓబిరెడ్డి, అంగడి వెంకటేశు, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి





శంకరమఠంలో చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్: నగరంలోని పలు ఆలయాల్లో వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో ఉదయం అమ్మవారికి అభిషేక, అలంకార సేవలు జరిగాయి. నగర శివారులోని శ్రీ శృంగేరీ శారదా శంకర మఠంలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. స్థానిక రెండవరోడ్డు శారదా సమాజంలోని పురాతన సరస్వతీమాత మందిరంలో సరస్వతీమాతకు పూజలు చేశారు.